మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 07 | సంచిక : 362 | గురువారం | 22 - 05 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి



4లో..

# కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా..





- ☐ ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు: పవన్ కల్యాణ్
- ☐ ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం
- ☐ కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్
- ☐ రాజకీయాలకు అతీతంగా సాయం చేసిన కర్ణాటకకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి

2లో..



చావుదెబ్బతిన్నందుకు అవార్డు

## ఇచ్చినట్లున్నారు

**పాక్ ఆర్మీ చీఫ్‌కు పదోన్నతిపై బీజేపీ ఎద్దేవా**

మన గళం డెస్క్ : ఆపరేషన్ సిందూర్ అనంతరం భారతదేశంపై దాడికి ప్రయత్నించి దారుణంగా దెబ్బతిన్న పాకిస్తాన్.. తన ఓటమిని ఘనంగా సెలబ్రేట్ చేసుకుం టోందని బీజేపీ ఎద్దేవా చేసింది.

2లో..

సోనియా, రాహుల్‌పై ఈడీ

## సంచలన ఆరోపణలు



మన గళం, న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసు లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధ వారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో

2లో..



స్కూల్ బస్సుపై

## ఉగ్రదాడి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఉగ్రవాదులు మరోసారి అమాయక ప్రజలపై దాడులకు పాల్పడ్డారు. ఈ క్రమంలో పాకిస్థాన్ బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఒక స్కూల్ బస్సును లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో నలుగురు పిల్లలు

2లో..



జీవితాంతం


## అండగా ఉంటా

- టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్
- బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ

మన గళం, అమరావతి : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే కార్యకర్తల బాగోగులు చూడటం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా


**నాగరికతకు భారతదేశం పెట్టింది పేరు.. యోగా మన వారసత్వం**



మన గళం, అమరావతి : 11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల

2లో..

## దద్దరిల్లిన దండకారణ్యం



**28 మంది మావోయిస్టుల హతం**

మన గళం డెస్క్ : ఆపరేషన్ కగార్ దూకుడు పెరిగింది. దట్టమైన అడవుల్లో తుపాకులు గర్జిస్తున్నాయి. మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. భద్రతా బలగాలు వారిని రౌండప్ చేస్తూ హతమారుస్తున్నాయి. తాజాగా.. చత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.

2లో..

బడి తెరిచిన రోజే పిల్లలకు

## పుస్తకాలు పంపిణీ



మన గళం, అమరావతి : వేసవి సెలవులు పూర్తి కావస్తున్నాయి. పిల్లలు బడిబాట పట్టే సమయం ఆసన్నమవుతోంది. జూన్ 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కాలేజీలు తిరిగి

2లో..



విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే

## చూస్తూ ఊరుకోం

మన గళం, విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర

2లో..

తెలంగాణలో

## భారీ వర్షాలు



2లో..

**అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు**

మన గళం, హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్

# చావుదెబ్బతిన్నందుకు అవార్డు ఇచ్చినట్లున్నారు

మొదటిపేజీ తరువాయి

భారత సైన్యం ఎదురుదాడిలో సైనికులను, సైనిక స్థావరాలను కోల్పోయి.. అన్నివిధాలుగా పాక్ నష్టపోయింది. అయినప్పటికీ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ కు ప్రభుత్వం 'ఫీల్డ్ మార్షల్' పదోన్నతి కల్పించింది. దీనిపై బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవీయ వ్యంగ్యంగా పేర్కొన్నారు. 'మన సైన్యాన్ని నిలువరించడంలో విఫలమైన అసీమ్ మునీర్ కు పాక్ పదోన్నతి కల్పించింది. ఇది వైఫల్యానికీ అవార్డు ఇచ్చినట్లుంది. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ చావుదెబ్బతింది. 9 ఉగ్రస్థావరాలను భారత సైన్యం నేలకూల్చింది. 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో పాటు వందలాది డ్రోన్‌లను ధ్వంసం చేసింది. పాక్ సైన్యం 70 మందికి పైగా సైనికులను కోల్పోయింది. అయినా, ఆసీమ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పాకిస్థాన్ పదోన్నతి కల్పించింది' అని మాలవీయ ట్వీట్ చేశారు.

# స్కూల్ బస్సుపై ఉగ్రదాడి

అక్కడికక్కడే మరణించగా, మరో 38 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ పేలుడును అక్కడి హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. మరోవైపు అధికారులు ఈ దాడి ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

– తీవ్రంగా ఖండించిన హోంమంత్రి..

సమాచారం ప్రకారం, స్కూల్ బస్సు పిల్లలను తీసుకెళ్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన వెంటనే సహాయ, రక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పిల్లలను క్వెట్టా, కరాచీలోని పెద్ద ఆసుపత్రులకు తరలించారు. పాకిస్థాన్ హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. దేశంలో భయాన్ని, అస్థిరతను వ్యాప్తి చేయడమే వారి దాడి ఉద్దేశమని, అయితే ప్రభుత్వం, భద్రతా దళాలు వీటిని విజయవంతం చేయనివ్వవని వెల్లడించారు.

# దద్దరిల్లిన దండకారణ్యం

మొదటిపేజీ తరువాయి

బుధవారం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి.. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక జవాన్ మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మూడు జిల్లాల భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.. ఉదయం నుంచి జవాన్లకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు సమాచారం.. అంతేకాకుండా పలువురు కీలక నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు .. వరంగల్ ఆర్ఈసీలో చదివారు. గంగన్న పేరుతో ఏవోబీలో కేశవరావు కీలక పాత్ర పోషించారు. పార్టీ కేంద్ర కమిటీ సెక్రెటరీ ఎన్కౌంటర్‌లో మృతి చెందడం.. మావోయిస్ట్ పార్టీ చరిత్రలోనే అతి భారీ నష్టంగా పేర్కొంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్ కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# జీవితాంతం అండగా ఉంటా

మొదటిపేజీ తరువాయి



రొంపిచర్ల మండలానికి చెందిన దివంగత టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసానికి పిలిపించి పరామర్శించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మంత్రి లోకేశ్ ను కలిసిన వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, ఆయన సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాలకోటిరెడ్డి హత్య జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను వారు మంత్రికి వివరించారు. హత్య కేసులో నిందితులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు విచారణను వేగవంతం చేసి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు లోకేశ్ ను కోరారు. తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి హామీ, గృహ నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నివాసం ఉంటున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నారా లోకేశ్, వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదలకు కృషి చేయడంతో పాటు, పార్టీ తరపున ఇంటి తాకట్టును విడిపిస్తానని మాట ఇచ్చారు. హత్య కేసు నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య వంటివారే మనకు స్ఫూర్తి. మీ కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా నేను బాధ్యత తీసుకుంటాను" అని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి లోకేశ్ తమకు అండగా నిలవడం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోనియా, రాహుల్‌పై ఈడీ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఈడీ తన వాదనలు వినిపిం చింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి. అయితే, సీబీఐ విచారణ అర్ధాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి



నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది.

# కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా

మొదటిపేజీ తరువాయి

ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం" అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. "రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు" అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల



రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న వరం యోగా

మొదటిపేజీ తరువాయి

21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# బడి తెరిచిన రోజే పిల్లలకు పుస్తకాలు పంపిణీ

మొదటిపేజీ తరువాయి

తెరచుకోనున్నాయి. పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు చర్యలు చేపట్టింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు పుస్తకాల ముద్రణ, సరఫరాను అధికార యంత్రాంగం వేగవంతం చేసింది. రాష్ట్ర సర్కార్ యేటా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తోన్న సంగతి తెలిసిందే. పాఠ్యాపుస్తకాలను రెండు సెమిస్టర్లుగా ముద్రిస్తున్నారు. అన్ని పాఠశాలలకు మొదటి సెమిస్టర్‌కుగానూ దాదాపు 1.64 కోట్ల పాఠ్యపుస్తకాలు అవసరం ఉంది. ఇప్పటికే 1.24 కోట్ల పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు చేరాయి. అక్కడి నుంచి మండల కేంద్రాలకు పుస్తకాలను చేరవేసే పనిలో అధికారులు బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముద్రణ కేంద్రాల నుంచి జిల్లాలకు, అక్కడి నుంచి మండలాలకు పుస్తకాలను చేరవేసే ప్రక్రియ కొనసాగుతోంది.

– ఇక బ్యాగ్ తేలికే..

పుస్తకాల సైజు తగ్గించి, పిల్లల బ్యాగు మోత తగ్గించాలన్న విద్యాశాఖ నిర్ణయం మేరకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాల బరువు తగ్గించేందుకు సెమిస్టర్ విధానం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా రెండు పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఒకటి, రెండు తరగతులకు మూడు సబ్జెక్టులకు (తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులు) కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఇలాగే వర్క్‌బుక్‌లన్నింటినీ కలిపి మరోటి తీసుకొచ్చారు. అంటే ఏడాదంతా రెండు పుస్తకాలు మాత్రమే ఉంటాయన్నమాట. ఇక 3, 4, 5 తరగతులకు గణితం, ఈవీఎస్‌ను కలిపి ఒకటి, తెలుగు, ఇంగ్లిష్ కలిపి మరో పుస్తకంగా ముద్రించారు. ఇలానే రెండు చొప్పున వర్క్‌బుక్‌లను కూడా ముద్రించారు. ఈ తరగతులకు నాలుగు పాఠ్యపుస్తకాలే ఉంటాయన్నమాట. 6 నుంచి 9 తరగతుల వరకు తెలుగు, ఆంగ్లం, హిందీ పాఠ్యపుస్తకాలను కలిపి ఒక పుస్తకంగా ముద్రించారు. రెండు సెమిస్టర్లుగా వీటిని ముద్రించారు. 8, 9 తరగతులకు జీవశాస్త్రం, భౌతిక– రసాయన శాస్త్రాలన్నీ ఒకే పుస్తకంగా తీసుకొచ్చారు. ఇక సోషల్ స్టడీస్‌లో భౌగోళిక, చరిత్ర, ఆర్థిక, పౌరశాస్త్రాలు కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. గణితం మాత్రం ఏ తరగతి ఆ తరగతి పాఠ్యపుస్తకం విడిగా ఉంటుంది. మొత్తంగా మొదటి సెమిస్టర్‌కు 6 నుంచి 9 తరగతులకు 4 పాఠ్యపుస్తకాలు అందిస్తారు. అక్టోబరులో రెండో సెమిస్టర్ పుస్తకాలు అందిస్తారు. అయితే పదో తరగతికి వచ్చేసరికి మాత్రం సెమిస్టర్ విధానం లేకుండా ప్రతి సబ్జెక్టుకు విడిగా పుస్తకాలు ముద్రించారు.

# అమ్మేస్తుంటే చూస్తూ ఊరుకోం

పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు – విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే "కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి" అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు.

# తెలంగాణలో భారీ వర్షాలు

అయింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు ముఖ్యమంత్రి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీహెచ్ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి

- జూన్ 21 వరకు జిల్లాలో నెల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు
- జూన్ 21 వ తేదీన పెద్ద ఎత్తున యోగా దినోత్సవం నిర్వహణ
- నగరంలోని ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా
- యోగాసనాలను వేయించిన శిక్షకులు




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియం లో యోగాంధ్ర క్యాంపెయిన్ కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు..జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎస్పీ, ఇతర అధికారులు యోగాసనాలు వేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 2014 సెప్టెంబర్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని, ఈ ప్రతిపాదనను 177 దేశాలు ఆమోదించడం జరిగిందన్నారు.. 2015 సంవత్సరం నుండి ప్రతి ఏటా జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు ..యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ఈ రోజు నుంచి నెలరోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన వైజాగ్ లో 5 లక్షల మందితో జరిగే యోగా కార్యక్రమం లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ ను ప్రారంభిస్తూ, ఈరోజు యోగాంధ్ర– కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు..జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మే 21 నుండి 27 వరకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు..మే 28 నుండి జూన్ 3 వరకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ, జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 27 వ తేది మాస్ ర్యాలీ : మే 28 వ తేదీన మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన రంగోలి పోటీలను నిర్వహిస్తామని, జూన్ 18, 19 తేదీల్లో పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలు నిర్వహించబడతాయని, ఈ విధంగా ఈ నెల మొత్తం కార్యక్రమాలను ప్లాన్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు...యోగా వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ఆరోగ్య భారతదేశం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు.. జీవనశైలిలో యోగా చాలా ముఖ్యమన్నారు.. పాఠశాలల్లో కూడా యోగా క్లాస్ ను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు.. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు, చదువుల్లో, ఆటల్లో, అన్నింటిలోనూ చురుకుగా ఉండవచ్చని తెలిపారు. అందరూ యోగాను భాగం చేసుకోవాలని సూచించారు..జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వ తేదీ వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల షెడ్యూలు ను ప్రకటించారు.. ఈ నెలంతా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనే వారు యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం యోగాసనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. అంతకుముందు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నగరం లోని టౌన్ మోడల్ హైస్కూల్ లో యోగా ఉత్సవాలకు సంబంధించిన బెలూన్ ను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,డిఎంహెచ్వో శాంతి కళ, ఆయుష్ శాఖ డా.ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్ కుమార్, డా.ముంతాజ్ బేగం, గౌరీ, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..

# ఈఎన్‌టీ ఒపి విభాగంలో సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గది ప్రారంభం



మన గళం,కర్నూలు వైద్యం : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈఎన్టీ ఓపి విభాగంలో సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గది ప్రారంభమైంది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఈఎన్‌టీ ఒపి విభాగంలో వినికిడి లోపాన్ని గుర్తించే పరికరాలను సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గదికి అన్ని మరమ్మత్తులు పూర్తిచేసి ఈరోజు ప్రారంభించడం జరిగిందని అన్నారు. బేరా పరీక్ష ద్వారా పేషెంట్లకు వినికిడి లోపాన్ని గుర్తించి, సమస్య తీవ్రత ఆధారంగా సర్జరీలు నిర్వహిస్తారని అన్నారు. ఆసుపత్రిలో బెరా టెస్ట్ ద్వారా సదరం కేసులు మరియు వినికిడి లోపం, శ్రవణ నాడి రుగ్మతలు మరియు వినికిడిని ప్రభావితం చేసే ఇతర నాడీ సంబంధిత పరిస్థితులను నిర్ధారించడంలో సహాయపడుతుంది అని అన్నారు. సదరం సర్టిఫికేట్లు వంటి వైకల్య ధృవపత్రాల ఖచ్చితత్వం మరియు సమగ్రతను నిర్ధారించడంలో బెరా ఒక విలువైన పరీక్షా అని అన్నారు .ఈ కార్యక్రమానికి సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వరరావు, ఈఎన్టి హెచ్ ఓ డి, డా.వీర కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ రంగానికి పునాదులు వేసింది రాజీవ్ గాంధీ

- యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిందీ..ఆయనే
- పంచాయతీరాజ్ వ్యవస్థతో గ్రామాల రూపురేఖలు మార్చిందీ..తానే
- జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యం సుధాకర్ బాబు



మన గళం,కర్నూలు పాతబస్తీ : భారత దేశంలో సమాచార వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కంప్యూటర్ రంగానికి పునాదులు వేసింది భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధి గారని మాజీ ఎమ్మెల్సీ, కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు గారు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 34 వ వర్ధంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి పైవిధంగా ఆయన సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయం నందలి శ్రీ రాజీవ్ గాంధీ గారి చిత్రపటమునకు, సి క్యాంపు సెంటర్ నందలి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు సమావేశంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి రాజీవ్ గాంధీ గారి కృషి మరువ లేనిదని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించారని, కేంద్ర ప్రభుత్వ సంస్థలలో సాంకేతికత పెంచి మరింత విస్తృతంగా ప్రజలకు సేవలు సత్వరమే అందేలా కృషి చేశారని, దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామాల రూపురేఖలు మార్చిన మహానుభావుడు శ్రీ రాజీవ్ గాంధీ గారని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం హైదరాబాద్ లో హైటెక్ సిటీ నెలకొల్పడంలో రాజీవ్ గాంధీ తోడ్పాటు మరువలేనిదని. భారత దేశ చరిత్రలో చిన్న వయసులో ప్రధానిగా దేశానికి విశిష్టమైన సేవలు అందించి చివరకు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారని భారతదేశ పార్లమెంట్ చరిత్రలో రాజీవ్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 411 లోక్ సభ స్థానాలు గెలిచి చరిత్ర సృష్టించిందని, జాతీయ విద్యావిధానంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలు నెలకొల్పి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించారన్నారు. నేడు దేశ వ్యాప్తంగా 700 జవహర్ నవోదయ విద్యాలయాలలో 12 లక్షల మంది విద్యార్థి/ విద్యార్థినులు ఉన్నతమైన విద్య ఉచితంగా పొందడం రాజీవ్ గాంధి గారి ముందు చూపునకు నిదర్శనమని భారత దేశంలో విద్యార్థులు/యువకులతో ఎక్కువగా కలిసి మాట్లాడిన ప్రధాని రాజీవ్ గాంధీ గారు ఒక్కరే అని సుధాకర్ బాబు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డోన్ కాంగ్రెస్ నాయకులు జి వెంకట శివారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సీ బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, కాంగ్రెస్ నాయకులు పోతుల శేఖర్, ఎండ్లూరి లాజరస్, సయ్యద్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, డబ్ల్యూ సత్యరాజు, బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, ఐ ఎన్ టి యుసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ అభి నాయుడు, దాసరి పాండు రంగయ్య, రంగస్వామి, కే దస్తగిరి కేశవరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# మన ఆర్థిక వ్యవస్థకు ఐక్యరాజ్యసమితి కితాబు

మన గళం, భారతీయులందరూ గర్వపడే ఓ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉంటే, భారతదేశం మాత్రం ప్రగతిపథంలో దూసుకుపోతోందని తెలిపింది. ఇది మన పాలకులు, ప్రజలు, వ్యాపారవేత్తల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ఓ నివేదికలో వెల్లడించింది. దానిలో మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదలను కొనియాడింది. ఈ నివేదికను ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (డీఈఎస్ఏ)లోని ఆర్థిక విశ్లేషణ, విధాన విభాగంలోని గ్లోబల్ ఎకనామిక్ మానిటరింగ్ బ్రాంచ్ తయారు చేసింది.ఐక్యరాజ్యసమితి నివేదికలో అనేక విషయాలను వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత దేశ ఆర్థిక వృద్ధిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఇది పెద్ద దేశాల ఆర్థిక వ్యవస్థ కంటే అత్యధికమని తెలిపింది. ఈ ప్రగతి 2026 వరకూ కొనసాగుతుందని, మొత్తానికి 6.4 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి 2025లో 2.4 శాతానికి మందగిస్తుందని అంచనా వేసింది.ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదాలు ఎక్కువయ్యాయి. దేశాల విధానాల్లో మార్పులు సంభవించాయి. దీంతో పెట్టుబడుల్లో క్షీణత ఏర్పడింది. ఇదే సమయంలో భారత దేశంలో అభివృద్ధి గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఉత్సాహభరితమైన మూలధన మార్కెట్లు, మంచి ఉత్పత్తులు, రికార్డు స్థాయిలో ఎగుమతులు, బలమైన రక్షణరంగం దీనికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. మంచి విధాన ఎంపికలు, బలమైన దేశీయ డిమాండ్, స్థిరమైన ప్రభుత్వ వ్యయం కూడా మన ఆర్థిక వృద్ధికి కారణాలని చెప్పవచ్చు. వీటితో ప్రజలకు చక్కని ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయి. అలాగే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో 2025 నాటికి ద్రవ్యోల్బణం 4.3 శాతం తగ్గుతుందని అంచనా వేశారు. మన ఆర్థిక మార్కెట్లు కూడా ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. పెట్టుబడిదారులకు స్టాక్ లు లాభాలను ఆర్జించిపెడుతున్నాయి.

# వైసిపి నాయకులపై ఫైర్ అయిన టిడిపి సీనియర్ నాయకుడు వలసల రామకృష్ణ

మన గళం డోన్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ బుగ్గన అంటూ డోన్ నియోజకవర్గం లో అభివృద్ధి జరిగింది ఏమో గాని అభివృద్ధి మాత్రం బుగ్గన జరిగిందంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వలసల రామకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికె హరి కిషన్ లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ వైసిపి వాళ్ల గురించి ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడుతున్నారు మినీ మహానాడులో గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను మాజీ మంత్రి బుగ్గన చేసిన వైఫల్యాలను ఎండగట్టడం జరిగింది. మా ఎమ్మెల్యేకోట్ల 11 నెలల కాలంలో డోన్ నియోజకవర్గం నుఅభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోట్ల చేసే అభివృద్ధి చూసి వైసిపి వాళ్ళకి భయం పట్టుకుంది. మంత్రిగా ఉన్న సమయంలో నువ్వు ఎప్పుడు డోన్ లో లేవు ప్రజలను ఎప్పుడు కూడా కలిసింది లేదు అని తెలిపారు. శుభ కార్యాలయాలకు చుట్టపు చూపుగా మాజీ మంత్రి బుగ్గన వస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో బేతంచెర్ల మండలం బుగ్గాని పల్ల గ్రామంలో భూదందాతో జగనన్న స్మార్ట్ కాలనీ పేరుతో బుగ్గన ఆయన బినామీలు రైతుల నుంచి 8 లక్షలకు పొలాలను తీసుకొని రెవిన్యూ పరంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ పొలాలను ఎకరం60 లక్షలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి పొంది 10కోట్లఅవినీతికి పాల్పడిన మాట వాస్తవం కాదా అభివృద్ధి చేశానంటూ రోడ్డు వేశానంటూ చెప్పుకుంటున్న బుగ్గన ప్యాపిలి మండలం పోతు దొడ్డి గ్రామం దగ్గర క్రసర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకొని దానిద్వారా అవినీతికి పాల్పడిన మాట వాస్తవం కాదా రైతులు పొలాలు పండించుకుంటుంటే అడ్డుకుంటున్నారు. మా నాయకుడు మాజీ సర్పంచ్ నారాయణ పై దాడి చేయించి గుండా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది బుగ్గనకాదా అంటూ విమర్శించారు. వ్యక్తిగతంగా వైసిపి వాళ్లు నన్ను విమర్శించారు. నేను పార్టీలు మారినది వాస్తవం మీలాగా నేను జీతాలు తీసుకొని బ్రతకడం లేదు గతంలో రాజారెడ్డి కూడా టిడిపి నుంచి రెండుసార్లు సర్పంచ్ అయినారు. అనేది వాస్తవం కాదా ఈ మీడియా సమావేశంలో టిడిపి నాయకులు




ఓబులాపురం శేశిరెడ్డి, శేషపాణి గౌడ్, అబ్బిరెడ్డి పల్లి గోవిందు, పెద్ద కేశవయ్య గౌడ్, అన్వర్ భాష, జాకీర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో 7 మందికి 5 సంవత్సరాల జైలు శిక్ష

- ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా
- కర్నూలు టూ టౌన్ సిఐ, పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మన గళం,కర్నూలు క్రైం : 2021 సంవత్సరంలో కర్నూలు, బంగారు పేట లో రోడ్డు వేసే సమయంలో జరిగిన ఘర్షణ కేసులో అప్పటి కర్నూలు టు టౌన్ సిఐ కి, సిబ్బందికి గాయాలు కావడానికి కారణం అయిన విషయంలో 7 మంది నిందితులకు ( 5 మంది మహిళలు, ఇద్దరు పురుషలు) 5 సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ బుధవారం తీర్పు వెలువరించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు.

నిందితుల వివరాలివి :

1)లక్ష్మీ (35) కర్నూలు, బంగారుపేట ,
2)నీలిశికారి బెల్కి (35) కర్నూలు, బంగారుపేట,
3) ఎన్. నరసింహులు (21) బాపుజి నగర్ , వడ్డేగిరి కర్నూలు.
4)నీలిశికారి సుగుణ(45), కర్నూలు, బంగారుపేట.
5) ప్రసాద్ (20) , కర్నూలు, బంగారుపేట
6)నీలిశికారి నాగమణి (29) కర్నూలు, బంగారుపేట
7)నీలిశికారి బెగిని (35) కర్నూలు, బంగారు పేట,

అప్పటి సిఐ పార్థసారథి రెడ్డి పిర్యాదు మేరకు కర్నూలు టు టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 461/ 2021 %ఖ/o 147,148, 307, 332, 324 =/ఔ 149 ఖ్రాజ% క్రింద కర్నూలు టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అప్పటి టూ టౌన్ సిఐ పార్థసారథిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను, సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ 7 మంది నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పిపిలు, దర్యాప్తు అధికారులు, కేసులో కీలక తీర్పు వచ్చేలా పని చేసిన ప్రస్తుత కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, కానిస్టేబుల్ రామకృష్ణను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన కమిటి నియామక ప్రతాల అందజేత



మన గళం,నంద్యాల టౌన్ : –నంద్యాల పట్టణంలోని చౌక్ మస్జీద్ మరియు లతీఫియా మస్జీద్‌ల నూతన కమిటీ నియామక పత్రాలను ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా అందజేశారు. నంద్యాల చౌక్ మస్జీద్ అధ్యక్షులుగా మనియార్ అర్షద్ అహ్మద్ , కార్యదర్శి గా డిఎస్ జాఫర్ మరియు లతీఫియా మస్జీద్ అధ్యక్షులుగా డిఎస్ జాహెద్ హుస్సేన్ కార్యదర్శిగా ఎస్ఐ అడ్వొకెట్ ఖలీల్ ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ మస్జీద్‌లు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాక, సామాజిక ఏకతా, సేవా స్పూర్తికి ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు .నూతనంగా ఏర్పడ్డ కమిటీ ద్వార చౌక్ మస్జీద్ మరియు లతీఫియా మస్జీద్‌ల నందు ప్రజల కొరకు మౌలిక వసతులు కలిపించి స్పూర్తిదాయకమైన మార్గదర్శక కేంద్రాలుగా ఎదగాలని వారికీ తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం మైనారిటీల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామని, మతపరమైన, విద్యా, ఆర్థిక రంగాల్లో పురోగతికి పూర్తి మద్దతును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి

- సచివాలయ సిబ్బందితో కమిషనర్ యస్.రవీంద్ర బాబు
- జూన్ 21వ వరకు ప్రచార కార్యక్రమాలు
- ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి



మన గళం, కర్నూలు నగరపాలక సంస్థ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన మోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కలిగించి మాసోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో అడ్మిన్, అమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40% మంది ప్రజలు యోగాంధ్ర లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్ లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న కర్నూలు లో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం మాసోత్సవ కార్యాచరణను వివరించారు.

ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి : రాష్ట్ర వ్యాప్తంగా నగర/పట్టణాల్లో కొంతమంది యజమానులు అధునాతన భవనాలు కట్టినా పాత ఇంటి బిల్లులు ఇంకా జనరేట్ అవుతునందున, వాటిని పునః పరిశీలన ద్వారా సరి చేయాలని కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి, కొలతలకు విరుద్ధంగా పన్ను ఉండటం, కొత్తగా భవనాలు నిర్మించినా, మొదటి అంతస్తు వరకు పన్ను వేసి రెండు, మూడు అంతస్తులకు పన్నులు లేకపోవడం, కాలనీలకు పన్నులు వేయకపోవడం, డాక్యూమెంట్లు సరిగ్గా లేవని పన్నులు వేయకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షుణ్ణంగా పునః పరిశీలించాలని సూచించారు. ఏమాత్రం తగ్గినట్లు అనుమానం ఉన్నా తక్షణమే వాటికి పన్నులు విధించాలని ఆదేశించారు. నగరంలో పునః పరిశీలన ద్వారా రూ.15.54 కోట్ల అదనపు పన్ను ఆదాయం రావాల్సి ఉందన్నారు. అలాగే ట్యాబ్ కనెక్షన్‌లను సైతం పరిశీలించాలని, ఏవైనా కారణాలతో కొళాయి చార్జీలు విధించకపోయి ఉంటే తక్షణమే చార్జీలు వేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 15 వరకు ఈ సర్వే పూర్తి చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు రైతుల పక్షపాతి




మన గళం,కర్నూలు సిటి : కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు రైతుల పక్షాన కష్టజీవి అని రైతు సంఘం నాయకులు కొనియాడారు కర్నూలు లోని సీఆర్ భవన్ లో ఏఐకేఎస్ నాయకులు కొల్లి నాగేశ్వరరావు గారి 5 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శి ఎస్ మునప్ప హాజరై చిత్రపటానికి పూలమాల వేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ నాయకులుగా కృష్ణా జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులుగా పనిచేశారు రైతుల పక్షాన నిరంతరము పోరాడే కష్టజీవి బీటీ పత్తి విత్తనాలు తగ్గించాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసి రైతులకు కోట్లాది రూపాయల డబ్బులు ఆదా చేశారు గోదావరి జలాలను మళ్ళించాలని పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను సంస్కారం పూర్తి చేయాలని పోరాటం చేసిన మహావ్యక్తి రైతుల ఆత్మహత్య నివారించాలని వ్యవసాయం లాభసాటిగా తీసుకురావాలని పలు పోరాటాలు చేశారు డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని పదేపదే కేంద్ర ప్రభుత్వం పైన వచ్చే తీసుకొచ్చారు నాణ్యతలేని కాలం చెల్లిని విత్తనాలు అమ్మి విత్తన వ్యాపారస్తులు రైతులను మోసం చేస్తున్నారని అనేక ఉద్యమాలు చేశారు రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళన నిర్వహించారు రాష్ట్రంలో కరువుచన అధిక వర్షాలు వలన వచ్చినా మొట్టమొదటి నష్టపోయిన రైతులేనని కావున రైతులను కాపాడి దేశ సంపదను సృష్టించాలని పదేపదే ప్రభుత్వ తీసుకువచ్చారు రైతు లేనిదే వ్యవసాయం లేదని కావున వ్యవసాయాన్ని పరిశ్రమలను సమాంతరంగా అభివృద్ధి చేస్తే దేశము రాష్ట్రము పురోగమన బాటలో నడుస్తుందని ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు అనేక ఉద్యమాలు నిర్వహించారు ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో వ్యవసాయం పైన సమగ్రమైన శాస్త్రీయబద్ధమైన పరిశీలన చేసి వ్యవసాయ రంగంలో కొల్లి నాగేశ్వరరావు గారు ఇక నిఘంటువుగా ఉన్నారు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పంటలు నష్టపోయిన సందర్భంలో కౌలు రైతులకు సదాసరి కవులు ధరలకే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు నష్టపరిహారము చెందాలని డిమాండ్ చేసిన మహావ్యక్తి అని రాయలసీమలో కరువు వచ్చిన సందర్భంగా రాయలసీమ జిల్లాలు పర్యటించారు రాయలసీమలో శాశ్వత కరువు నివారణకు రాయలసీమలోనే ప్రాజెక్టు చేయాలని ప్రభుత్వం పైన వచ్చి తీసుకువచ్చారు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఐ కర్నూలు నగర సహాయ కార్యదర్శి సి మహేష్ రాముడు మహిళా సమైక్య నాయకురాలు రబియా తదితరులు పాల్గొన్నారు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకోవాల్సిందే

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్




మన గళం,కర్నూలు సిటి : ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు సేవ్ వక్ఫ్ సేవ్ కాన్స్టెన్సీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ ను రద్దు చేయాలని కోరుతూ సయ్యద్ జాకీర్ మౌలానా రషది అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ లో ఐక్య పోరాటానికి పిలుపు ఇచ్చారు ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు కర్నూలు సేవ్ వక్ఫ్ సేవ్ కాన్సిటెన్సీ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని ఏ క్యాంప్ లో ఉన్న ఎం ఎం ఐ షాదిఖానలో రౌండ్ టేబుల్ సమావేశం సయ్యద్ మౌలానా జాకీర్ రసాధి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రఫిక్ అహ్మద్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, న్యాయవాది సుబ్బయ్య, ఆవాజ్ కమిటీ కార్యదర్శి ఎస్ ఎండి షరీఫ్, స్టేట్ మైనార్టీ సెల్ షేక్ ఆఫీస్ బహుమతి ఇలియాజ్, సమాచార హక్కు ఐక్యవేదిక నాయకులు జయన్న, ఎంఆర్పిఎస్ నాయకులు కిరణ్, బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సయ్యద్ ఖుద్రతుల్లా ఖాద్రీ, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ అమానుల్లా, జమాతే ఇస్లామియా ఏ హింద్ జిల్లా నాయకులు మునీర్ బాయ్, ఏపీ సి ఎల్ సి నాయకులు అల్లబకాష్, మైనారిటీ నాయకులు జావేద్ పాల్గొని మాట్లాడారు. వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఐక్యంగా ఈనెల 25న మానవహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, మే 27న మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎస్టీబీసీ కళాశాలలో భారీ బహిరంగ సభల ద్వారా ప్రజల్లో మరింత చైతన్యాన్ని తీసుకుని వస్తామన్నారు. జూన్ 3న మహిళల సమావేశం ఉంటుందని, వక్ఫ్ సవరణకు వ్యతిరేకంగా జరిగే ఈ ఉద్యమాల్లో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా తౌషీఫ్ రషది, ఎం ఏ హమీద్, మొహమ్మద్ బాషా,జహంగీర్, అబ్దుల్ రహమాన్, ఖాజా పాషా,మహబూబ్ వలి, అడ్వకేట్ అబ్దుల్ అజీజ్ ,గౌస్ భాష, షా వలి తదితరులు పాల్గొన్నారు.


# సంపాదకీయం

దళిత జనబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చ్కెతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు.మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు.1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు న్కెజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితుల్కెన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు.1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది.1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

## గుమ్మకొండ గ్రామంలోగురువారం శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు

మన గళం డోన్ : శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే శ్రీరామ జయ రామ జయ జయ రామ భక్తజనులకు. విజ్ఞప్తి... దర్శించండి తరించండి... యక్షులు ప్రతినిత్యం స్వామి వారిని పూజిస్తూ ప్రత్యక్షంగా తపమాచరిస్తున్న మహోన్నతమైన, ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం.. సంతాన వరదుడు, కోరికలు తీర్చుకొంగు బంగారం, సమస్త రోగ ప్రసమానార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి దాత, భూతప్రే తాధికముల నుండి విముక్తి కలిగించే అసాధ్యసాధక, అంజనీపుత్ర పవనసుత నామ, రామభక్త శివ స్వరూప,శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాత పాలెం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు.. శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం , ఉత్తరాయణం, వసంత రుతువు, వైశాఖమాసం, కృష్ణపక్షం, దశమి, శ్రీ హనుమద్ జయంతి సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు.. డోన్ మండలం గుమ్మకొండ గ్రామం కొండలలో వెలసిన వ్యాసరాయ ప్రతిష్టా మూర్తి శ్రీశ్రీశ్రీ బంగారుకొండ పాతపాలెం అభయాంజనేయ స్వామి వారికి 22-05-2025, గురువారం , ప్రాతఃకాల పూజలు ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకాలు, తమలపాకు తోరణాభిషేకాలు, సింధూర కుంకుమార్చనలు, జరుగును.. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి మహా నైవేద్య సమర్పణ , మహా మంగళహారతి సమర్పణ కార్యక్రమాలు జరుగును. తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం కలదు.. సాయంకాలం 6 గంటలకు స్వామివారికి పల్లకి సేవ, గ్రామోత్సవం జరుగును ,కావున భక్తులందరూ స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## యోగాను రోజువారి దినచర్యలో భాగస్వామ్యం చేసుకోండి

- యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలి
- నంద్యాల ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినమానోత్సవ ప్రారంభ వేడుక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో రాము నాయక్, జిల్లా అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం చేసుకోవడం వల్ల శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా వుండేందుకు యోగ సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీకి 2014లో ఇచ్చిన రెప్రజెంటేషన్ ఆధారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సుమారు ప్రపంచంలో 170 దేశాల్లో ఈ యోగ దినోత్సవం జరుపుకుంటున్నాం అంటే యోగ ఎంత ప్రాధాన్యత సంతరించుకోందో అర్థం చేసుకొని... ఆరోగ్యపరంగా జాగ్రత్తలను భారతదేశం అంతా చాటిచెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు మే 21వ తేది నుండి జూన్ 21వ తేది వరకు నెల రోజుల పాటు యోగఆంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మొదటి వారంలో జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో యోగలో తర్ఫీదు పొందిన వారిని రిసోర్స్ పర్సన్ గా తీర్చిదిద్ది వారి ద్వారా ఈ నెల 28వ తేది నుండి వారం రోజులు మండల, గ్రామ స్థాయిలో యోగ పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగఆంధ్ర-2025 ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో ఈ నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో ఆయుష్, వైద్య ఆరోగ్య, పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. యోగ సాధకులు కూడా యోగ గురువుల ద్వారా శిక్షణా పొందాలన్నారు. యోగాంధ్ర వెబ్ సైట్ లో అందరినీ నమోదు చేసేలా కృషి చేయాలని డిఆర్డిఎ, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంబంధిత అధికారులకు మున్సిపల్ ఏరియాలు, మండలాలు కేటాయించడం జరుగుతుందని, ప్రతి వార్డు నుండి ఇద్దరినీ, 4-5 వార్డుల నుంచి ఇద్దరికి శిక్షణ ఇవ్వాలని అందుకు తగిన షెడ్యూల్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పర్యాటక కేంద్రం, దేవాలయాల వద్ద దగ్గర వెయ్యి మందితో యోగా చేయించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు, మెప్మా మహిళలను కూడా భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగ ప్రారంభ వేడుక కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒక వ్యాయామమే కాకుండా ప్రతి ఒక్కరికీ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగఆంధ్ర-2025 కార్యకలాపాల్లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం యోగా సాధకులు కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా.యశోధర, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిఎస్డిఓ రాజు, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది
- రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు
- కర్నూలు ఎం.పి.బస్తిపాటి నాగరాజు



మన గళం,వెల్దుర్తి : గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. వెల్దుర్తిలో పత్తికొండ ఎం.ఎల్.ఏ కే. ఈ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం మృతి చెందిన కార్యకర్తలకు సంతాపం తెలిపారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టేసారని.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.. జిల్లాలో ను పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.. పత్తికొండ లో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ 20 ఏళ్ల కళను టీడీపీ ప్రభుత్వం నెరవేర్చిందని, గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించి జిల్లా వాసులకు నీటి కష్టాలను తీరుస్తామన్నారు.. ఇక పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు తో పాటు పదవులు వస్తాయన్నారు.. సామాన్య కార్యకర్తలు సైతం నాయకులుగా ఎదిగేది ఒక్క తెలుగుదేశం పార్టీలోనేనన్నారు.. సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎం.పి గా చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని ఎం.పి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వెంకట రాముడు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర , టిపిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కర్మాగారాల్లో భద్రత తప్పనిసరి


– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో కర్మాగారాల్లో భద్రతకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో కర్మాగారాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై సమీక్షించేందుకు ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా నిర్దేశిత ప్రమాణాల మేరకు కచ్చితంగా భద్రతా చర్యలు తీసుకోవాలని కర్మాగారాల యాజమాన్యాల ప్రతినిధులను ఆదేశించారు. హెచ్పిసిఎల్ పైప్ లైన్ ను డ్రోన్ లతో పర్యవేక్షించే అంశంపై పరిశీలించాలని ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ కు సూచించారు..కర్మాగారాల్లో మాక్ డ్రిల్ లు తరచుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫైర్,పోలీస్, రెవెన్యూ, వైద్య తదితర అత్యవసర విభాగాలు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రమాదకరమైన కర్మాగారాల్లో సబ్ కమిటీ లు ఇచ్చిన నివేదికల మేరకు భద్రతా చర్యలను మరోసారి చెక్ చేయాలని కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు..డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు కూడా టీమ్ గా వెళ్ళి కర్మాగారాల్లో భద్రతా చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ సూచించారు.అలాగే కర్మాగారాల్లో భద్రతా చర్యలను థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ చేయించాలన్నారు.. కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ప్రమాదాలు జరిగినపుడు ఎలా స్పందించాలి , టోల్ ఫ్రీ నంబర్ తదితర వివరాలను ప్రజలకు తెలిసేలా సమాచారాన్ని సంబంధిత వెబ్ సైట్స్ లో ఉంచాలని, అలాగే వార్తాపత్రికల్లో ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు. ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలో ఉన్న కర్మాగారాల పరిస్థితి గురించి వివరించారు. టిజివి ఎస్.ఆర్.ఏ.ఏ.సి. లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హెచ్పిసిఎల్ సంస్థల ప్రతినిధులు కర్మాగారాల్లో చేపట్టిన భద్రత చర్యల గురించి వివరించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇతర సభ్యులు, వివిధ పారిశ్రామిక సంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త, ఆదిఆంధ్ర సభ స్థాపకుడు శ్రీ భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను ఈనెల 22వ తేదీ గురువారం సాయంత్రం ఐదు గంటలకు పెద్దపాడు లోని శ్రీ దామోదరం సంజీవయ్య మ్యూజియం ప్రాంగణంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు

# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి

**– ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాల క్రింద 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, నంది మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ రామలింగారెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 124 దరఖాస్తులు రాగా అందులో 103 దరఖాస్తులకు అప్రూవ్ చేయడం జరిగిందని, ఇంకా పెండింగులో ఉన్న 21 దరఖాస్తులను కూడా ఆమోదం తెలిపేందుకు అవసరమైన పత్రాలను పొంది అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ క్రింద 11 క్లెయిమ్స్ కు రూ.1.15 కోట్లు, పవర్ టారిఫ్ క్రింద 10 క్లెయిమ్స్ కు రూ.16.48 లక్షలు, వడ్డీ సబ్సిడీ క్రింద 14 క్లెయిమ్స్ కు రూ.79.54 లక్షలు మొత్తంగా 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల చేసామని కలెక్టర్ తెలిపారు. పిఎం విశ్వకర్మకు సంబంధించి 66 దరఖాస్తుల లోటు పాట్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఉన్న సిబ్బందికి ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేలా సిబ్బందికి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ గారు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంపై శిక్షణ పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయలు అప్లై చేసుకున్న అభ్యర్థులకు సివిల్ ఆధారితంగా కాకుండా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుండి సంపూర్ణ సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి



మనగళం, నంద్యాల : జిల్లాలో ఉన్న చిన్న నీటి పారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందు కు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో రిపేర్స్, రెనోవేషన్, రెస్టోరేషన్ స్కీమ్ పై మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, భూగర్భ జల డిప్యూటీ డైరెక్టర్ రఘునాథ్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2005లో ఆర్ఆర్ఆర్ స్కీమ్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు ముందుగా జిల్లాలో మరమ్మత్తు, పునరుద్ధరణ చేయాల్సిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు లక్ష రూపాయలు మించకుండా ఖర్చు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 116 ఇరిగేషన్ చెరువుల కు సంబంధించి 91 ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు గుర్తించి ప్రతిపాదలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్ర నిధుల నుండి 40 శాతం ఖర్చు చేస్తే 60 శాతం నిధులు కేంద్రం నుండి నిధులు మంజూరు అవుతాయన్నారు.

# 9 ఏండ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై భూకబ్జా కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ సస్పెండ్



మన గళం వరంగల్: వరంగల్ పరిధిలోని ఏజే మిల్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జె. వెంకట రత్నంను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా.. తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో 9 ఏండ్ల క్రితం మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించినందుకు అలాగే మరో కేసులో మహిళా నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

## సుంకేసుల డ్యాంకు జలకల సంతరించుకుంది ఎగువన కుండపోత వర్షాలకు భారీగా వరదనీరు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా సుంకేసులు రిజర్వాయర్ లో జలకల చోటుచేసుకుంది బంగాళాఖాతం లోని వాయుగుండం ప్రభావం వలన ఎగువ కురుస్తున్న వర్షాలు కారణంగా సుంకేసుల రిజర్వాయర్లో ఇన్ ఫ్లో: 17 వేల క్యూసెక్కులు అవుట్ ఫ్లో: 17 వేల క్యూసెక్కులు రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.20 టీఎంసీలు ప్రస్తుతం నీటి నిల్వ 1.15 టీఎంసీలు. 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల కెసి కెనాల్ కు: 150 క్యూసెక్కులు తాగునీటి కోసం విడుదల చేసినట్లు సుంకేసుల రిజర్వాయర్ అధికారులు తెలిపారు

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# జొన్నగిరి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

మనగళం, పత్తికొండ :జొన్నగిరి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఆరా తీశారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య , సిఐ పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జునలు ఉన్నారు.

**- నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి**




# ఆరోగ్యానికి సహజ సంజీవని..



మనగళం, 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి. యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది. ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి. ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది. ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది. ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు. గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి. అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..!



మనగళం, ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ ా, జ, జు, దీ లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి.మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది.మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ జ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# గుండె సంబంధిత సమస్యలకు ఇది మస్తు పనిచేస్తుందట..!



మనగళం, మనలో చాలా మంది తినే ఆహారం ఆరోగ్యానికి మంచిదో కాదో ఆలోచించకుండా తింటున్నాం. ముఖ్యంగా కొలెస్ట్రాల్ సమస్య ఉన్న వాళ్లు తినే ప్రతిదీ శరీరం పై ప్రభావం చూపిస్తుంది. కొన్ని సహజ పదార్థాలు దీన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాటిలో వెల్లుల్లి ఒకటి.ఆయుర్వేదం ప్రకారం వెల్లుల్లి శరీరాన్ని శుద్ధి చేస్తుంది. ఇది సహజ వైద్యంలో ముఖ్యమైనది. దీనిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలో బాగా పని చేస్తాయి. అల్లిసిన్, అజోయిన్, డయల్ సల్ఫైడ్ వంటి పదార్థాలు గుండె సంబంధిత సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ వెల్లుల్లిని తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు బ్యాలెన్స్ గా ఉంటాయి. అనారోగ్యకరమైన ఆహారం, తక్కువ శారీరక చలనంతో ఈ రోజుల్లో జీవనశైలి మారిపోయింది. ఈ మార్పులు శరీరంలోని కొవ్వు పెరగడానికి కారణం అవుతున్నాయి. దాంతో పాటు గుండెపోటు, రక్తనాళాల్లో అడ్డంకులు, ఎక్కువ రక్తపోటు వంటి సమస్యలు వస్తున్నాయి. ఈ సమస్యలను తగ్గించడానికి సహజంగా దొరికే వాటిలో వెల్లుల్లి ముఖ్యమైనది. వెల్లుల్లిని పాలలో మరిగించి తింటే మంచి ఫలితం ఉంటుంది. పాలు వేడిగా ఉన్నప్పుడు దానిలో వెల్లుల్లి ముక్కలు వేసి కాసేపు మరిగించాలి. ఇలా తయారైన మిశ్రమం రాత్రి లేదా ఉదయం తినవచ్చు. ఇది శరీరంలో కొవ్వు తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్, బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. నెయ్యిలో వేయించి తీసుకోవడం.. ఇది పూర్వ కాలంలో ఎక్కువగా ఉపయోగించబడిన పద్ధతి. నెయ్యిలో వెల్లుల్లిని వేయించి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. వాసన కూడా తగ్గుతుంది. మీరు కూరల్లో వాడినా.. తినే ముందు ఒకటి రెండు ముక్కలు తీసుకున్నా మంచిదే. కొలెస్ట్రాల్ ఉన్నవారు నెయ్యి తీసుకోవాలంటే భయపడుతారు. కానీ నెయ్యిని చిన్న పరిమాణంలో వాడితే ఉపయోగమే ఉంటుంది. ఉదయం లేచిన వెంటనే ఒక వెల్లుల్లి రెబ్బను నానబెట్టిన గోరువెచ్చని నీటితో తినడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఇది జీర్ణక్రియ బాగా జరిగేందుకు సహాయపడుతుంది. శరీరం తేలికగా ఉండేలా చేస్తుంది. అయితే ఇది తిన్న తర్వాత కాసేపు నీళ్లు తాగకపోతే మంచిది. పుల్లటి సమస్య ఉంటే ఖాళీ కడుపుతో తినడం కంటే పాలలో మరిగించి తినడం మంచిది. ఎండాకాలంలో వెల్లుల్లి శరీరానికి వేడి చేస్తుంది. అందుకే తక్కువగా మాత్రమే తీసుకోవాలి. నెయ్యిలో వేయించిన వెల్లుల్లి తినడం వల్ల కొన్ని మందుల ప్రభావం మారే అవకాశం ఉంటే డాక్టర్‌ను అడగాలి. ఒకేసారి ఎక్కువగా తినవద్దు. తక్కువగా తినాలి. వెల్లుల్లి సహజంగా దొరికే మధురమైన ఔషధం. దీన్ని తినే విధానం శరీర పరిస్థితి, కాలం, అవసరాన్ని బట్టి మార్చాలి. పాలలో మరిగించినా, నెయ్యిలో వేయించినా, ఖాళీ కడుపుతో తిన్నా మోతాదు అనుసరించాలి.

# పైనాపిల్ తినొచ్చా?



మనగళం, వేసవిలో చాలా మంది పండ్ల రసం తయారు చేసుకుని తాగుతుంటారు. కానీ ఈ సీజన్‌లో పైనాపిల్ జ్యూస్ తయారు చేసి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదా? కాదా? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పైనాపిల్ మంచిదనే అంటున్నారు. రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో చాలా మంది పండ్ల రసం తయారు చేసుకుని తాగుతుంటారు. కానీ ఈ సీజన్‌లో పైనాపిల్ జ్యూస్ తయారు చేసి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదా? కాదా? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పైనాపిల్ మంచిదనే అంటున్నారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, పొటాషియం, ఫోలేట్, ఫైబర్ వంటి ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. పైనాపిల్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది తీవ్రమైన, ప్రాణాంతక గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. పైనాపిల్‌లో ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం ఆకలిని తగ్గిస్తుంది. అజీర్ణంతో సహా అనేక కడుపు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను అధికంగా ఉపయోగించే వారి సంఖ్య చాలా ఎక్కువ. దీని వాడకం వల్ల కంటి సమస్యలు కూడా వస్తున్నాయి. అందువల్ల కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పైనాపిల్ తినడం మంచిది. ఇందులో విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. పైనాపిల్‌లో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అందువల్ల ఈ పండు తినడం వల్ల ఎముకలు బలపడతాయి.

# అహ్మదాబాద్‌లో ఫైనల్ సమరం



మనగళం, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025 ముగింపు దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. జూన్ 3న జరిగే ఫైనల్‌తో మెగా టోర్నమెంట్‌కు తెరపడనుంది. నిజానికి ఐపిఎల్ సమరం మే 25న ముగియాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఐపిఎల్‌ను కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేయక తప్పలేదు. ఐపిఎల్ రెండో దశ పోటీలకు మే 17న తెరలేచింది. ఇప్పటికే లీగ్ దశ వేదికలను ప్రకటించారు. మ్యాచ్‌లు కూడా జరుగుతున్నాయి. తాజాగా ప్లేఆఫ్‌కు ఆతిథ్యం ఇచ్చే వేదికలను కూడా బిసిసిఐ మంగళవారం ప్రకటించింది. ముందు నిర్ణయించిన ప్రకారం ఫైనల్‌తో పాటు క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లకు కోల్‌కతా నగరం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. హైదరాబాద్‌లో క్వాలిఫయర్ 1తో పాటు ఎలిమినేటర్ మ్యాచ్ నిర్వహించాల్సి ఉండేది. కానీ ఐపిఎల్ వాయిదా పడడంతో వేదికలను కూడా మార్చారు. జూన్ 3న జరిగే ఫైనల్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. క్వాలిఫయర్ 2కు ఇక్కడే జరుగనుంది. ఇక క్వాలిఫయర్ 1తో (%ళూా 2025 టఱఱఖ్రీ%) పాటు ఎలిమినేటర్ మ్యాచ్‌కు చండీగఢ్ సమీపంలో కొత్తగా నిర్మించిన ముల్లాన్‌పూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్లేఆఫ్ మ్యాచ్‌లను ఈ రెండు స్టేడియాల్లో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అంతేగాక వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని బెంగళూరులో జరగాల్సిన రెండు మ్యాచ్‌లను లక్నోకు మార్చారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారత దేశంలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో ముందు జాగ్రత్తగా బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లను ఉత్తర భారత దేశానికి మార్చారు. ఇదిలావుంటే హైదరాబాద్ ఆతిథ్య ఇవ్వాల్సిన ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ఇతర చోటికి తరలి వెళ్లడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. లీగ్ దశ మ్యాచ్‌ను కూడా హైదరాబాద్‌కు బదులు జైపూర్‌కు తరలించారు. తాజాగా ప్లేఆఫ్ వేదికలను కూడా ఉప్పల్ నుంచి వేరే చోటికి మార్చడంతో అభిమానులు నిరాశలో కూరుకు పోయారు.

# ఇరు జట్లకు కీలకం



మనగళం, ఐపిఎల్ సీజన్ 2025లో భాగంగా బుధవారం జరిగే కీలక మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. ఇందులో గెలిచే జట్టుకు ప్లేఆఫ్ అవకాశాలు మెరుగవుతాయి. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్‌ను సవాల్‌గా తీసుకున్నాయి. ఢిల్లీ ఆరంభ దశలో బాగా ఆడగా ముంబై మధ్యలో పుంజుకుంది.ఇటు ముంబై అటు ఢిల్లీ మరో రెండేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ముంబై ప్లేఆఫ్‌కు చేరుకుంటోంది. ఒక వేళ ఓడినా మరో ఛాన్స్ ఉంటుంది. ఢిల్లీ ఓడితే మాత్రం నాకౌట్ రేసుకు దూరమవుతోంది. ప్రస్తుతం ఢిల్లీ 13 పాయింట్లతో ఉండగా ముంబై ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. సొంత గడ్డపై పోరు జరుగుతుండడం ముంబైకి సానుకూలంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్ బెర్త్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. అయితే కీలక ఆటగాళ్లు విల్ జాక్స్, రికెల్‌టన్‌లు జట్టుకు దూరం కావడం కాస్త ఇబ్బంది కలిగించే అంశంగా చెప్పొచ్చు. ఈ సీజన్‌లో వీరిద్దరూ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించారు. జాక్స్, రికెల్‌టన్ దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ నిలకడైన ఆటను కనబరిచారు. వీరి లేని లోటును పూడ్చడం అనుకున్నంత తేలికేం కాదు. అయితే జానీ బెయిర్‌స్టో, చరిత్ అసలంక జట్టులోకి రావడం కాస్త ఊరట కలిగించే అంశంగా చెప్పాలి. బెయిర్‌స్టోకు ఐపిఎల్‌లో మంచి రికార్డు ఉంది. అసలెంకలో కూడా అపార ప్రతిభ దాగివుంది. రిచర్డ్ గ్లీసన్ కూడా జట్టులోకి వచ్చాడు. ఇదిలావుంటే ముంబై ఆశలన్నీ ఓపెనర్ రోహిత్ శర్మ, స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్‌పైనే నిలిచాయి. ఈ సీజన్‌లో ఇద్దరు అత్యంత నిలకడైన ఆటతో జట్టును ఆదుకుంటున్నారు. రోహిత్, సూర్యలు ఫామ్‌లో ఉండడం ముంబైకి కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. ఈ మ్యాచ్‌లో కూడా వీరిద్దరూ చెలరేగేందుకు సిద్ధమయ్యారు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా వీరికి ఉంది. తిలక్‌వర్మ, అసలంక, కెప్టెన్ హార్దిక్ పాండ్య, బెయిర్‌స్టో తదితరులతో ముంబై బ్యాటింగ్ చాలా బలంగా ఉంది. అంతేగాక బౌల్ట్, బుమ్రా, కర్ణ్ శర్మ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు జట్టులో ఉన్నారు. రెండు విభాగాల్లోనూ బలంగా ఉన్న ముంబై ఈ మ్యాచ్‌లో ఫెవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

# అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు



మనగళం, మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు అని యువ క్రికెటర్లకు ఎంఎస్ ధోని సూచనలిచ్చారు. ఐపిఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్ అనంతరం ధోని యువ క్రికెటర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. " మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం " అని మ్యాచ్ అనంతరం ధోని అన్నారు. అలాగే మ్యాచ్‌లో తమ టీం ప్రదర్శన గురించి కూడా ధోనీ మాట్లాడుతూ %ొ% " మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం. పేసర్ కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు " అని ఎంఎస్ ధోనీ వివరించారు.

# బెయిర్‌స్టోకు రూ.5.25 కోట్లు

మనగళం, ఇంగ్లాండ్ క్రికెటర్, వేలంలో అమ్ముడుపోని ఆటగాడు జానీ బెయిర్‌స్టో గరిష్టంగా నాలుగు మ్యాచులకు రూ.5.25 కోట్లు అందుకోనున్నాడు. ఐపీఎల్18 ప్లే ఆఫ్స్‌కు ఇంకా బెర్త్ ఖాయం చేసుకోని ముంబయి ఇండియన్స్.. ముగ్గురు విదేశీ క్రికెటర్లను కొనుగోలు చేసింది. జానీ బెయిర్‌స్టో సహా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లాండ్), చరిత్ అసలంక (శ్రీలంక) ముంబయి ఇండియన్స్ తరఫున ఆడనున్నారు. గ్లీసన్‌కు రూ.1 కోటి ఇవ్వనుండగా. అసలంక రూ.75 లక్షలు అందుకోనున్నాడు. ఈ మేరకు ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ముంబయి ఇండియన్స్ తీసుకున్న ప్రత్యామ్నాయ ఆటగాళ్ల ఒప్పదం ప్లే ఆఫ్స్ నుంచి అమల్లోకి రానుంది. ముంబయి ఇండియన్స్ జట్టులోని విల్ జాక్స్, రియాన్ రికెల్టన్, కార్బిన్ బాచ్‌లు గ్రూప్ దశ మ్యాచుల తర్వాత అందుబాటులో ఉండటం లేదు. విల్ జాక్స్ వెస్టిండీస్‌తో వైట్‌బాల్ సిరీస్ కోసం వెళ్లనుండగా.. రికెల్టన్, బాచ్‌లు ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లాల్సి ఉంది. ప్లే ఆఫ్స్‌లో చోటు కోసం ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడుతున్న ముంబయి ఇండియన్స్.. ముందుగానే ముగ్గురు విదేశీ క్రికెటర్లను జట్టులోకి తీసుకుని డ్రెస్సింగ్‌రూమ్ వాతావరణానికి అలవాటు పడేలా చేయనుంది!.



# రాణించిన శ్రీకాంత్



మనగళం, పురుషుల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1, భారత వెటరన్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ మలేషియా మాస్టర్స్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో ఆకట్టుకున్నాడు. మంగళవారం జరిగిన అర్హత రౌండ్‌లో వరుస విజయాలు సాధించిన కిదాంబి శ్రీకాంత్ ప్రధాన టోర్నమెంట్‌కు చేరుకున్నాడు. చైనీస్ తైపీ షట్లర్ హుయాంగ్ యుపై 9-21, 21-12, 21-6తో మూడు గేముల మ్యాచ్‌లో శ్రీకాంత్ విజయం సాధించాడు. తొలి గేమ్‌లో నిరాశపరిచినా.. వరుస గేముల్లో సత్తా చాటాడు. అంతకుముందు, చైనీస్ తైపీకే చెందిన మరో షట్లర్ కుయాన్ లిన్‌పై 21-8, 21-13తో శ్రీకాంత్ అలవోక విజయం సాధించాడు. పురుషుల సింగిల్స్ ప్రధాన డ్రా తొలి రౌండ్లో నేడు ఆరో సీడ్ చైనా ఆటగాడు జుయాంగ్ జుతో శ్రీకాంత్ తలపడనున్నాడు. భారత అగ్రశ్రేణి షట్లర్లు పి.వి సింధు, హెచ్.ఎస్ ప్రణరు సైతం నేడు తొలి రౌండ్లో బరిలోకి దిగుతున్నారు. క్వాలిఫయింగ్ రౌండ్‌లో శ్రీకాంత్ మినహా ఇతర షట్లర్లు తేలిపోయారు. పురుషుల సింగిల్స్‌లో తరుణ్ మానెపల్లి 13-21, 21-23తో, శంకర్ ముతుస్వామి 20-22, 20-22తో ఓటమి చెందారు. మహిళల సింగిల్స్‌లో అన్మోల్ 14-21, 18-21తో తేలిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మోహిత్, లక్షిత జోడీ 15-21, 16-21తో వరుస గేముల్లో చేతులెత్తేసింది.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310